


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 16 ఫిబ్రవరి 2026 5 పేజీలు




## ఎల్లారెడ్డి మున్సిపల్ పీఠంపై

# నువ్వా, నేనా..!

### - ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆశిస్తూలు ఎవరికి దక్కేనో...?

### - వేచి చూస్తున్నా పట్టణ ప్రజలు.



**సూర్య ఎల్లారెడ్డి**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపాలిటీనీ కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నీ తానై ఎన్నికల్లో ముందుండి నడిపించారు . దీంతో మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ నీ సొంతం చేసుకుంది.

**- ఛైర్మన్ పదవి కోసం..**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఛైర్మన్ ఎవరు అవుతారోనని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 13న వెలువడిన మున్సిపాలిటీ వార్డు సభ్యుల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చాయి. దీంతో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గెలిచిన అభ్యర్థులను హైదరాబాద్ కు దగ్గరలోని ఓ రిసార్ట్కు తరలించారు. ఎల్లారెడ్డి (మిగతా 2లో)

## ప్రత్యేక సమావేశం ఏర్పాట్లను

# పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రత్యేక సమావేశానికి నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లతో పాటు ఎక్స్ అఫిషియో సభ్యుల హోదాలో ఎం.పీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలలో కూడా ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా స్పెషల్ మీటింగ్ కు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు జరుగకుండా ఆయా మున్సిపాలిటీల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు. కాగా, ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశం ప్రారంభం అవుతుందని, నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయిస్తారని అన్నారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం 12.30 గంటలకు (మిగతా 2లో)



## శివనామ స్మరణతో

# మార్మోగిన ఆలయాలు



**సూర్య వేల్పూర్**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేల్పూర్ మండలంలోని శివాలయాలు భక్తుల రద్దీతో శివ నామస్మరణతో మార్మోగాయి. గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు అభిషేక కార్యక్రమాలు నిర్వహించుకుని తమ యొక్క మొక్కులను తీర్చుకున్నారు. అదేవిధంగా ఆలయ కమిటీ వారు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండుగ నిర్వహించారు. వేల్పూర్, లక్కోర, మోతే, అంక్సాపూర్ తదితర గ్రామాలలో శివాలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి. పురోహితులు ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. అంక్సాపూర్ లోని దక్షిణ కాశీగా పిలువబడే పాదరసలింగా దేవాలయంలో (మిగతా 2లో)



## మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో

# కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

### - మద్దికుంట బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

### - భక్తుల సౌకర్యం, భద్రతే మా ప్రధాన లక్ష్యం - జిల్లా ఎస్ పి . రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధి లోని మద్దికుంట గ్రామంలోని బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలను ఆదివారం జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గ రామ లింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న రథోత్సవాన్ని జిల్లా ఎస్పీ సంప్రదాయబద్ధంగా గుమ్మడికాయ కొట్టి ప్రారంభించారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు భక్తి (మిగతా 2లో)



# ఎల్లారెడ్డి మున్సిపల్ పీఠంపై నువ్వా,నేనా.....!

**(మొదటి పేజీ తరువాయి)**
మున్సిపాలిటీ ఛైర్మన్ రేసులో మత్తమాల భాగ్యవతి (ప్రశాంత్ గౌడ్), పద్మ శ్రీకాంత్. నువ్వా, నేనా ,అన్నట్లు పోటీపడుతున్నారు. పద్మ శ్రీకాంత్ గత పాలకవర్గంలో బీఆర్?ఎస్? ఛైర్మన్?గా ఉన్న కుదుముల సత్యనారాయణపై అవిశ్వాస తీర్మానం పెట్టి అతడిని గద్దెదించారు. బీఆర్?ఎస్? ఉన్న వార్డు సభ్యులు ఎమ్మెల్యే మదన్?మోహన్?రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అండదండలతో మూడు నెలల పాటు మున్సిపల్ ఛైర్మన్?గా పద్మ శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించి పాలనను కొనసాగించారు.

**- ఎమ్మెల్యే ఎటువైపు మొగ్గుతారో...?**
ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఎటువైపు మొగ్గుతాడో అని ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. అయితే ఒకసారి ఛైర్మన్?గా చేసిన పద్మ శ్రీకాంత్?కు బదులుగా.. ప్రస్తుతం తనకు అవకాశం ఇవ్వాలని. మత్తమాల భాగ్యవతి ( ప్రశాంత్ గౌడ్) ఎమ్మెల్యేను కోరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. మత్తమాల భాగ్యవతి (ప్రశాంత్ గౌడ్) వైపు వార్డు సభ్యులు సైతం అనుకూలంగా ఉన్నట్లు సమాచారం .మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించేందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు వెళ్లారు. దర్శనం చేసుకొని వచ్చిన అనంతరం ఛైర్మన్?గా ఎవరిని ఎంపిక చేస్తారో అని అభ్యర్థులు వేచి చూస్తున్నారు. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చెప్పిన అభ్యర్థి ఛైర్మన్? అయ్యే అవకాశాలు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో తాను ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అండదండలతో చైర్మన్గా చేసిన అనుభవం ఉందని గెలిచిన అభ్యర్థులు కూడా తనవైపే ఉన్నట్లు ఎమ్మెల్యేతో తెలియజేసినట్లు విశ్వసనీ సమాచారం గద్దం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వచ్చాకే ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పీఠంపై ఎవరిని కూర్చోబెడతారో వేచి చూడాల్సిందే అని పట్టణ ప్రజలు అంటున్నారు

## మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో
# కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

**(మొదటి పేజీ తరువాయి)**
శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి భక్తుడు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవడం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే, తాడువాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతాయిపేట భీమేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలని ఆదేశించారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని ఆలయాల్లో భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుంది. భక్తులు పోలీస్ శాఖకు సహకరించి, పరస్పర సామరస్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# హర హర మహాదేవ్



**- శివనామ స్మరణతో మారు మ్రోగిన ఆలయాలు.**

**- ఉపవాసాలు, జాగరణలతో మహా శివున్ని కొలిచిన భక్తులు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశ్శివాయ అంటూ భక్తుల నామస్మరణ తో ఆలయాలు మారుమ్రోగాయి. శివపార్వతులు భక్తుల కోసం కైలాసాన్ని వీడి భూలోకానికి వచ్చిన అపురూప రోజైనా మహాశివరాత్రి పర్వదినం భక్తి ప్రపత్తులతో వేడుకగా జరిగాయి.వేద పండితుల మంత్రోచ్చరణలతో శివాలయాలు మారు మ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని నగర ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు . ప్రాతఃకాలం నుంచే దేవాలయాలకు భక్తుల సందడి నెలకొంది. స్వామివారికి సుప్రభాతసేవ, అభిషేకాలు, అర్చనల కోసం భక్తులు బారులు తీరారు. నీలకంఠేశ్వరాలయంలో..... ఇందూరు కంఠాభరణం అయిన నీలకంఠేశ్వర ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నీలకంఠుడికి ఆలయంలో వేద పండితులు శివలింగానికి రుద్రాభిషేకం, అభిషేకం నిర్వహించారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుంచి ఆలయంలో అభిషేకాలు కొనసాగాయి. నీలకంఠేశ్వరాలయంలో ఉదయం నుండి భక్తుల అభిషేకాలు, ప్రత్యేక పూజలతో సందడి నెలకొంది .దేవాదాయ సహాయ కమిషనర్ విజయ రామారావు పర్యవేక్షణ లో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, అరటి పండ్ల ను పంపిణీ చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీరామ్ రవీందర్, ఆలయ కమిటీ ఛైర్మన్ సిరిగిరి తిరుపతి, సభ్యులు నందకిషోర్, నర్సింగ్ రావు అర్చకులు సుహాస్ మకరంద్ నీలేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**- శంభు లింగేశ్వర ఆలయంలో...**
నగరంలోని శంభు లింగేశ్వర ఆలయం లో మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుండి శివునికి అభిషేకం నిర్వహించారు .మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త హాజరై శివునికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి సేవా కార్యక్రమము ఏర్పాటు చేసినందుకు రోటరీ క్లబ్బు సభ్యులకు అభినందనలు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా శివుని కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. .రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో భక్తులకు కొబ్బరి స్వీట్, సాబుదాన ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్యామ్ అగర్వాల్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం నియమనిష్టలతో భక్తులకు ప్రసాదాన్ని అందజేస్తాము అని తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవింద్ జవహర్ కోశాధికారి ప్రసాద దాత జగల్ జాజు కమ్యూనిటీ సర్వీస్ డైరెక్టర్ రాజ్ కుమార్ సుబేదార్, తదితరులు సేవలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ రాములు ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజ్ కిరణ్ రఘురాం వ్యాస్ జూనియర్ అసిస్టెంట్ డి కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**- మనోకామేశ్వరాలయంలో.....**
నగరంలోని దేవి రోడ్డు వద్ద గల మనోకామేశ్వరాలయంలో శివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు స్వామివారిని దర్శించుకుని తరించారు .భక్తులు పాలతో అభిషేకం నిర్వహించేలా ఏర్పాటు చేశారు.

**- మల్లికార్జున ఆలయంలో....**
నగరంలోని కోట గల్లీలో గల మల్లికార్జున ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు శివునికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ. సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**- నగేశ్వరాలయంలో.....**
నగరంలోని పెద్ద బజార్ వద్ద గల నగేశ్వర ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

**(మొదటి పేజీ తరువాయి)**
జగతి మహారాజ్ పాదరసలింగానికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా లక్ష బిల్వార్చన అష్టోత్తర శతఘటాభిషేకం నిషి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పురోహితులు వేద పండితులు వేదాంతం గోపికృష్ణ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదే ఆలయానికి జిల్లా నుంచి కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం రాత్రివేళ జాగరణ ఉంటూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ వారు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. గ్రామాలలో శివాలయాలలో అభిషేక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాలను అందజేశారు. కొన్ని గ్రామాలలో పూర్వం వస్తున్న సంప్రదాయం ప్రకారం వేములవాడ రాజన్న దర్శనం అనంతరం మరోసారి రోజు అనగా సోమవారం గ్రామాల్లోని ఉన్న శివాలయాలు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాదాలను స్వీకరించి ఉపవాసాలను విరమించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఇట్టి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## ప్రత్యేక సమావేశం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**
మేయర్/డిప్యూటీ మేయర్, ఛైర్మన్/వైస్ చైర్మన్ల ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా మేయర్/డిప్యూటీ మేయర్, ఛైర్మన్/వైస్ చైర్మన్ల ఎన్నిక జరుగుతుందని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

## నాగిరెడ్డిపేటలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.

**సూర్య, నాగిరెడ్డి పేట్**



లంబాడీ సమాజ ఆధ్యాత్మిక గురువు, సమానత్వం మరియు సేవాభావాలకు ప్రతీకగా భావించబడే సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం మండలవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు దేవసోత్ రమేష్ మరియు గిరిజన శక్తి మాజీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పై భార్గవ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెల్లకుంట తండాలోని జగదంబా దేవి--సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రార్థనలు చేశారు. అనంతరం బంజారా సమాజ సభ్యులు సంప్రదాయ వేషధారణలో మండల కేంద్రం వరకు విశాల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంతటా సేవాలాల్ మహారాజ్ జయజయధ్వానాలు మారుమోగాయి.ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ గోర్బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని, సేవాలాల్ విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్ఠించాలని, ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఫిబ్రవరి 15ను "సేవాలాల్ దినం"గా అధికారికంగా ప్రకటించాలని, మండలంలో బంజారా భవన్ నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన ఐక్యత, ధర్మం, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. యువత సమాజ అభివృద్ధిలో ముందుండి ఆయన ఆశయాలను నిలబెట్టాలని సూచించారు. భక్తి, సంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తజన సమాగమంతో జయంతి వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## పండ్లకు రెక్కలు - చుక్కలంటిన ధరలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో ఆదివారం శివరాత్రి పురస్కరించుకొని పండ్ల ధరలకు డిమాండ్ పెరిగింది. మహాశివరాత్రి రోజున శివ భక్తులు ఉపవాసం దీక్షలు పండ్లతో ఇడుస్తూ రాత్రి జాగరణ చేస్తారు.నిన్న మొన్నటి వరకు ఉన్న పండ్ల ధరలు అమాంతంగా పెరిగాయి.లింగంపేట్ పండ్ల మార్కెట్ లో ఊహించని విధంగా పండ్ల ధరలు పేదోడికి అందకుండ చుక్కలనంటాయి.డజన్ అరటి పండ్లు 150 రూపాయలు,సేపులు 350,కిలో,అంగూరులు 200 లకు కిలో, సపోటా 100 కిలో,పుచ్చకాయ100 కిలో, జామకాయలు100 కిలో ఇతర పండ్లు అధిక ధరలకు వ్యాపారులు విక్రయించారు.

# సామాన్యుని చేతిలో ఆయుధం సమాచార హక్కు చట్టం

**- రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ఆర్టీఐ చట్టం - సామాన్యుడి చేతిలో ఆయుధం అనిమాజీ న్యాయమూర్తి ఎం.ఏ. సలీం అన్నారు. ఆదిలాబాద్ జిల్లా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ నిధుల వినియోగంపై పౌరులు నిలదీసే అధికారం ఉంటుందని రాష్ట్ర డైరెక్టర్, మాజీ న్యాయమూర్తి ఎం.ఏ. సలీం అన్నారు. ఆదిలాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.ఆర్థిక నిబంధనలు & దరఖాస్తు రుసుముఈ సందర్భంగా చట్టంలోని ఆర్థిక అంశాలపై ఆయన అవగాహన కల్పించారు దరఖాస్తు రుసుము సామాన్య పౌరులు కేవలం 10 రూపాయల నామినల్ ఫీజు (కోర్టు ఫీజు స్టాంపు లేదా నగదు రూపంలో) చెల్లించి సమాచారం కోరవచ్చు. ఉచిత సమాచారం తెల్ల రేషన్ కార్డు కలిగిన దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (BPL) కుటుంబాల వారు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. వారికి సమాచారం పూర్తిగా ఉచితం.నకలు ఖర్చులు సమాచారం పొందే క్రమంలో ఫోటో కాపీల (erox) కోసం ప్రతి పేజీకి 2 రూపాయల చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన నామినల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. పరిశీలన ఉచితం ప్రభుత్వ రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించాలనుకుంటే మొదటి గంటకు ఎటువంటి ఫీజు ఉండదు. తదుపరి ప్రతి 15 నిమిషాలకు 5 రూపాయల చొప్పున చెల్లించాలి.

**అధికారులపై జరిమానా:**
సమాచారాన్ని ఇవ్వకుండా జాప్యం చేసే అధికారులపై రాష్ట్ర సమాచార కమిషన్ కఠినంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సమాచారం ఇవ్వని యెడల సంబంధిత అధికారిపై రోజుకు 250 రూపాయల చొప్పున గరిష్టంగా 25,000 రూపాయల వరకు జరిమానా విధించే అధికారం కమిషన్‌కు ఉందని గుర్తు చేశారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**
జిల్లా గౌరవ అధ్యక్షులు రాథోడ్ సుభాష్ నాయక్ (న్యాయవాది) జిల్లా అధ్యక్షురాలు రామంచర్ల లక్ష్మి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ షారుక్
**ప్రధాన కార్యదర్శి:** టి. శ్రీనివాస్
**ఉపాధ్యక్షులు:** ఎం. మధుకర్, ఎన్. లక్ష్మి (మహిళా విభాగం)అతి త్వరలో అన్ని మండలాల్లోనూ కమిటీలను నియమించి, గ్రామీణ ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పిస్తామని జిల్లా అధ్యక్షురాలు రామంచర్ల లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్ గారు కూడా పాల్గొన్నారు.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**- మొక్కులు తీర్చుకున్న సర్పంచ్**

**సూర్య- నవీపేట్**

మహాశివరాత్రి వేడుకలు మండలంలో గల నాళేశ్వర్, లింగంగుట్ట తోపాటు పలు ప్రాంతాల్లో ఆదివారం అత్యంత వైభవముగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలలో పూజలు నిర్వహించి. శివయ్య ఆశీస్సులు పొందడంతో శివాలయాలు కిటకిటలాడాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నాళేశ్వర్ గ్రామ సర్పంచ్ ఆర్మూర్ లావణ్య శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ శివారులో గల గోదావరి నది ఒడ్డున వెలసిన శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో కోడే దూడలను వదిలి మొక్కులు చెల్లించి శివలింగానికి పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ. గోదావరి నది



ఒడ్డున వెలసిన శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి వందేళ్ల చరిత్ర ఉందని అన్నారు. ఈ పుణ్యస్థలంలో ఋషుల తపస్సుతో స్వయంభు లింగంగా ఉద్భవించినట్లు పురాణ గాథలు చెప్తాయని త్రేతా యుగంలో శ్రీరామచంద్రుడు తన వనవాస సమయంలో గోదావరి నది తీరంలో గల పుణ్యక్షేత్రంలో సాయం సంధ్య వేళ పూజలు నిర్వహించే వారిని, ద్వాపర యుగంలో పాండవుల సైతం ఈ శివలింగాన్ని దర్శించుకున్నట్లు ఆలయ పురాణాల్లో ఉందని ఆమె తెలిపారు. కోడెదూడలను వదిలి, పండగ రోజు సాయంత్రం షావా మూర్తులను ఊరేగింపుగా మందిరానికి తీసుకెళ్లి రాత్రంతా జాగరణ చేస్తామని, సోమవారం రోజున అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతరను నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. మహాశివరాత్రి పండగ సందర్భంగా భక్తులు లక్షలలో పాల్గొని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ చైర్మన్ పుప్పాల భోజన్న, మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నదొడ్డి ప్రవీణ్ తోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణముతో మారు మోగిన శివాలయాలు

**సూర్య రెంజల్**



మహాశివరాత్రి పర్వదినాన మండలంలోని శివక్షేత్రాలన్నీ “ఓం నమః శివాయ” అనే శివనామ స్మరణతో మారుమోగిపోయాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే శివలింగాలకు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.రుద్రాభిషేకాలు, శివపార్వతుల కల్యాణం, లింగోద్భవ పూజలు నిర్వహించారు. త్రినేత్రుడు లింగోద్భవన చెందిన మహా దినాన్ని మహాశివరాత్రి గా కోలుస్తూ,ఉపవాస దీక్షలు చేపట్టి రాత్రంతా జాగరణ చేపట్టారు. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయం కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లను చేపట్టారు. శివనామస్మరణంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువతీ,యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కు చెల్లించుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**సూర్య- బిక్కనూరు**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జిట్ట రాజు గ్రామంలోని ఏగొండ స్వామి దర్గాలో ఆదివారం మొక్కులు చెల్లించుకున్నారు. దర్గా వద్ద తన సొంత నిధులతో చేపడుతున్న ఫ్లోరింగ్ పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమాతాలకతీతంగా దర్గాకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్నగారి బాగారెడ్డి, తుడుం స్వామి, కుర్మ రవి, మైనార్టీ సదర్ ఆఫీస్ పాల్గొన్నారు.

## ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీ చౌరస్తా వద్ద ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ షబ్బీర్ అలీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మురికి కాలువను శుభ్రం చేయించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల సమస్యను పరిష్కరించేందుకై పెద్ద మురికి కాల్వను శుభ్రం చేయించినట్లు సర్పంచ్ జాదవ్ విజయ్ తెలిపారు. ఆదివారం రెంజల్ మండలంలోని కిషన్ తాండ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల మరియు గ్రామంలో గల పెద్ద మురికి కాలువను చెరువు వరకు జెసిపి సహాయంతో శుభ్రం చేయించినట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామ అభివృద్ధిని పనులను గుర్తించడం జరుగుతుందని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనులను చేపట్టడం జరుగుతు ందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లతా బాయ్, గ్రామ పెద్దలు మోహన్, పవన్,బీమ్, శ్రీనివాస్ ఉన్నారు.

## సిద్ది రామేశ్వర ఆలయం వద్ద భక్తులకు పండ్ల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని సిద్ది రామేశ్వర ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉండే భక్తుల కోసం ఆలయ ఆవరణలో పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ, కౌసల్యా దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్ద బచ్చా గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి భక్తులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## కైలాస కోటేశ్వర ఆలయంలో మాజీ విడిసి అధ్యక్షుడి పూజలు

**సూర్య- బిక్కనూర్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని అరేపల్లి తండా శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న కైలాస కోటేశ్వర స్వామి ఆలయంలో మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివుని దయతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డిగారి భారతి మోహన్ రెడ్డి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## హాక్ డిఫెన్స్ సమ్మిట్ - 2026లో పాల్గొన్న బీర్కూర్ యువకుడు

**సూర్య,బీర్కూర్**





బీర్కూర్ గ్రామానికి చెందిన కొట్టం సందీప్ అను యువకుడు హాక్ డిఫెన్స్ సమ్మిట్ - 2026 సదస్సులో పాల్గొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సైబర్ క్రైమ్, ఇంటెలిజెన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిం చిన సదస్సుకు వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది సైబర్ భద్రతా నిపుణులు సాంకేతిక నిపుణులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇంత గొప్ప సదస్సులో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టడం వాటిని సమర్ధవంతంగా చేదించే వినూత్నమైన పద్ధతులను, సాంకేతికతలను సైబర్ భద్రతపై మెల కువలను పంచుకోవడం జరిగిందని తెలిపారు. దేశ సైబర్ భద్రత నిపుణుల సమక్షంలో గ్రామ యువకుడు పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే

**- జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబీసీ రక్తనిధి కేంద్రంలో ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ బాలు తన జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్స రంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేలకు పైగా యూనిట్లను సేకరించి భారతదేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా గుర్తింపు పొందడం జరిగిందని అన్నారు.మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు, మనం నిస్వార్థంగా చేసే సేవయే మనకు ఆ భగవత్ అనుగ్రహాన్ని మరింతగా దగ్గరకు చేస్తుందని యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,జమీల్ హైమద్, డాక్టర్ వేద ప్రకాష్,పర్శ వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# శ్రీ చైతన్య పాఠశాల-5 వ బ్రాంచ్ లో ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలు





**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కొంపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాల-5 వ శాఖలో చాలా శోభయమానంగా వార్షికోత్సవం వేడుకలు వేద ఘోషల మధ్య ద్వీప ప్రజ్వలనతో వేడుకలు ఆరంభమయ్యాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు ప్రధాన అతిధులుగా ప్రొఫెసర్ బి ఎన్ రెడ్డి, అతిథులుగా చైతన్య పాఠశాలల కొంపల్లి జోన్-2 ఏజీఎం కె శ్రీనివాసరావు, స్థానిక కొంపల్లి లోని సురక్ష హాస్పిటల్ డాక్టర్ శ్రీనాథ్, రియల్ ఎస్టేట్ ఎంటర్ప్రెన్యూర్ శైలేందర్ లు కలిసి జ్యోతిని వెలిగించి వార్షికోత్సవ వేడుకలకు శుభారంభం పలికారు. విద్యార్థులు సరస్వతీ దేవి స్వాగతం నృత్యంతో మధుర గీతాలాపనలతో అతిధులను ఆహ్వానించారు. కొంపల్లి జోన్-2 ఏజీఎం కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పాఠశాల లక్ష్యమని క్రమశిక్షణ, కృషి,పట్టుదల అనే మూడు మంత్రాలతో ముందుకు సాగితే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని,అది కేవలం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకే సాధ్యమని అన్నారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బియన్ రెడ్డి, అతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీనాథ్ లు మాట్లాడుతూ విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిన శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ శాఖ భవిష్యత్తులో ఇలాంటి వైభవోపేత కార్యక్రమాలతో మరెన్నో విజయాలను సొంతం చేసుకోవాలని తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్స్ నాగమణి, చందు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించడ ంలో, ఐఐటి మరియు మెడికల్ సీట్లలో ర్యాంకు లు సాధించడం, ఒలంపియాడ్ పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించడం, కేవలం శ్రీ చైతన్య పాఠశాల అగ్రస్థానంలో నిలుస్తుందని తల్లిదం డ్రులకు మరియు విద్యార్థులకు నివేదికతో సమర్పించారు. వార్షికోత్సవ వేడుకలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు,నాటికలు, దేశభక్తిని పెంపొందించే నృత్యాలు,రావణ సంహారం,ఆపరేషన్ సింధూర్, తల్లిదండ్రులు చిన్నారులతో కలిసి వేసిన డాన్సులు,విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి వేసిన డాన్సులు కన్నుల విందుగా అలరించాయి. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య పాఠశాలల కొంపల్లి జోన్ హైస్కూల్ అకడమిక్ స్టేట్ కోఆర్డినేటర్ సి.రవి, సీబీఎస్సీ కోఆర్డినేటర్ రవికుమార్, అసోసియేట్ కోఆర్డినేటర్ సోమేశ్, ప్రైమరీ సీబీఎస్సీ కోఆర్డినేటర్ అన్నపూర్ణ, ప్రైమరీ ప్రైమరీ జోనల్ స్టేట్ కోఆర్డినేటర్ లావణ్య, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ కావ్య, పాఠశాల అకడమిక్ డీన్ గోవింద్, ఐపీఎల్ ఇన్చార్జి సీతారాం, ఐకాన్ ఇన్చార్జి రాములు, ఎం పి ఎల్ ఇంచార్జి సందీప్, వైస్ ప్రిన్సిపల్ కేశవ, ప్రైమరీ ఇన్చార్జి వాసవి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి విజయ, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసి సంతోషాన్ని వ్యక్తపరచారు.

## నీలకంఠేశ్వరాయం లో గోత్ర నామాలతో అర్చన చేయించిన ఎస్సై బొజ్జ మహేష్ దంపతులు

**సూర్య ఎల్లారెడ్డి**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని స్థానిక నీలకంటేశ్వర ఆలయంలో ని స్వామి వారి గర్భాలయంలో ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ దంపతులు ఆదివారం ఉదయం ప్రత్యేక పూజల్లో భాగంగా ఎస్సై దంపతుల పేరిట ఆలయ పూజారి నీలకంఠం అప్ప గోత్రనామాలతో అర్చన చేశారు అనం తరం బోజ్జా మహేష్ దంప తులు గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచి మొక్కలు చెల్లించు కున్నారు అనంతరం స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు అనంతరం సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ నీలకంఠేశ్వరాలయంలో మహా శివరాత్రి సందర్భంగా గత మూడు సంవత్సరాలుగా తాను నీల కంటేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నానాని తెలిపారు.

## నేడు మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**సూర్య,భీమ్‌గల్**




భీమ్‌గల్ మున్సిపల్ పాలక వర్గం ప్రమాణ స్వీకారం కొరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని 12 వార్డు స్థానాల్లో 8 వార్డు స్థానాలను దక్కించుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ పాలక వర్గం ఏర్పాటు కొరకు సిద్ధం అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఎన్నికైన అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు హైదరాబాద్ లోని ప్రైవేట్ రిసార్ట్ లో ఉన్నారు. నేడు ఉదయం 11 గంటలకు నిర్వహించే ప్రమాణ స్వీకారం తో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ఉంటుంది. ఈ కార్యక్రమానికి ఎన్నికల ప్రెసిడింగ్ అధికారిగా జిల్లా పరిషత్ సీఈఓ సాయగౌడ్ వ్యవహారిస్తారు. ఉదయం 11 గంటలకు పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా సీఐ పొన్నం సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేయనున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య రెంజల్**

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్ట ర్ ను పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమో హన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరా ల్లోకి వెళితే మండలంలోని నీల గ్రామ ంలో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకు న్నట్లు ఎస్సై తెలిపారు. బోధన్ మండల ంలోని కోపర్గా గ్రామం నుండి అక్ర మంగా ఇసుక నీలా కు రవాణా చేస్తున్న సమయంలో ట్రాక్టర్ ను పట్టుకొని ట్రాక్టర్ ఓనరు మరియు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు. ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

## శ్రీ మంగళ గౌరీ సమేత మరకతమహా లింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి పట్టణంలోని స్థానిక దేవునిపల్లి లోగల గాయత్రీ నగర్ శ్రీ మంగళ గౌరీ సమేత మరకతమహా లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షామియానాలో ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే స్వామి వారిని దర్శించుకుని శివరాత్రి ఉపవాస దీక్షలను విరమించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం రోజు రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి స్వామివారి లింగోద్భవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్త బృందం కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎడ్ల బండ్ల ప్రదర్శన


**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో ఆదివారం మహా శివరాత్రి పురస్కరించుకొని ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సమీపాన ఉన్న మల్లారం హనుమాన్ ఆలయం వద్ద గ్రామస్థులు, కుల సంఘాలు ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్లను ఆలయం చుట్టు తిప్పారు. ఎడ్ల బండ్ల ప్రదర్శనలో గ్రామ సర్పంచ్ ప్రత్యూష సాయిరాం గోకుల్, గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు, ఆలయ కమిటి సభ్యులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ నుడా చైర్మన్ జన్మదిన వేడుకలు

**సూర్య ఇందూర్**



నిజామాబాదు మాజీ నుడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి జన్మదిన వేడుకులు అయన స్వ గృహములో తన ఆత్మీయులతో ఘనముగా జరుపుకొన్నారు.. ఉదయం అభయ వీర ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకాలు పూజలు నిర్వహించరు. తర్వాత తన ఇంటి దైవమైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేసి తన స్వగృహంలో కేక్ కట్ చేసి పెళ్లిరోజు మరియు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అలాగే ఈరోజు మహాశివరాత్రి సందర్భంగా శివునికి అభిషేకాలు చేసి అందరు కూడా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. పుట్టినరోజు కార్యక్రమంలో సెపక్ తక్రా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మోపాల్ మండలానికి చెందిన బి అర్ ఎస్ నాయకులు సయ్యద్ నాభి, బోర్గం బి అర్ ఎస్ గ్రామ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి, నవనీత్ రెడ్డి, హన్మాండ్లు, చిన్నరెడ్డి,మాజీ సర్పంచ్ ఎట్టన్న, శేఖర్, పోతారెడ్డి, మోపాల్ మాజీ యం పి టీ సి ముత్యం, నవనీతరెడ్డి, నరేష్,జీవన్ పాల్గొన్నారు

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**సూర్య నవీపేట్**



బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు బాదావత్ గణేష్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో, బంజారా సాంప్రదాయ పద్ధతుల్లో పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాదావత్ గణేష్ మాట్లాడుతూ. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవలాల్ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సేవా, సమానత్వము, ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం, అహింస మార్గం, పర్యావరణ పరిరక్షణ, వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన చూపిన మార్గాలను అనుసరించి యువత ముందుకు సాగాలని సూచించారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివతాండ ఉప సర్పంచ్ జీవన్, అంబర్ సింగ్, మంగీలాల్, పరశురాం, ప్రేమ్ సింగ్ నాయక్, రమేష్, కైలాస్, కీర్యా తదితరులు పాల్గొన్నారు.

## త్రిలింగ రామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కొండా మిరతాయి

**సూర్య నాగిరెడ్డిపేట్**



మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని తాండూరు త్రిలింగ రామేశ్వరాలయంలో ఆదివారం మండల బిజెపి నాయకురాలు కొండా మిరతాయి కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## అక్రమ ఇసుక నిలువలు సీజ్

**సూర్య రెంజల్**



అక్రమంగా నిల్వచేసిన ఇసుకను సీజ్ చేసినట్లు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని నీలా వాగు శివారులో అక్రమంగా నిలువలు చేసిన 18 ట్రాక్టర్ల ఇసుకను బోధన్ మండలం కోప్పర్గ గ్రామం నుండి తీసుకువచ్చి నీలా వాగు నిలువలు చేశారని తెలియడంతో సీజ్ చేసినట్లు తాహసిల్దార్ తెలిపారు. సీజ్ చేసిన ఇసుక నిల్వలను పోలీస్ సహకారంతో అక్కడి నుండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంకు తరలిం చినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేపట్టినట్లయితే మరియు ఇసుక నిల్వలను పంట పొలాలలో నిలువ చేసినట్లయితే, వారి యొక్క పట్టా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తరలింపులో ఎస్సై చంద్రమోహన్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎల్లారెడ్డి మండలంలోశివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

**-ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం...! - తిలకించిన పట్టణ ప్రజలు**





**సూర్య ఎల్లారెడ్డి**

మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఎల్లారెడ్డి మండలం లోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగిపోయాయి.శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎల్లారెడ్డి పట్టణం లోనినీలకంఠేశ్వరాలయం,రాజరాజేశ్వరాలయం,మీసన్ పల్లి వీరభద్ర ఆలయల్లో భక్తులు దర్శించుకున్నారు. ఆలయాల్లో తెల్లవారుజాము నుండి పరమ శివుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.శివోహం అంటూ శివయ్యను కొలుస్తూ రుద్రాభిషేకాలు ఆలయ పూజారులు నిర్వహించారు. వేకువ జామున 4 గంటల నుంచి భక్తులు ఆలయాల్లో దీపాలు వెలిగించి గరలకంఠుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పరమశివుడిని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు క్యూ లైన్ లో వెళ్లి దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎల్లారెడ్డి నీలకంఠేశ్వరాలయానికి భక్తులు అధికంగా తరలివచ్చారు.

**శివపార్వతుల కళ్యాణం**

ఎల్లారెడ్డి నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ని పురస్కరించుకొని శివపార్వతులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను పట్టణ కేంద్రంలోని నాయికోటి రవీంద్ర అప్ప ఇంటి నుండి మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా నిర్వహిస్తూ నీలకంఠేశ్వరుని ఆలయానికి తీసుకువచ్చారు. వివాహ వేడుకలకు పెళ్లి పెద్దలుగా నాయి కోటి రవీందర్ అప్ప దంపతులు, ముత్తి వీరప్ప దంపతులు, ముత్తి రామప్ప దంపతులు, బసప్ప దంపతులు, అశిలి అశోక్ కప్ప రాధిక దంపతులు, తో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలు ఆధ్వర్యంలో ఆలయ పూజారి సంగప్ప, నీలకంఠమప్ప లు కన్నుల పండుగగా కళ్యాణన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చి తిలకించారు.

## ఘనంగా సేవాలాల్ 287 వ జయంతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో సేవాలాల్ 287 జయంతిని ఘనంగా గిరిజనులు జరుపుకున్నారు.ఆదివారం బోగ్ బండారును పోల్కంపేట్ చెరువు తండాలో తండా పెద్ద రావుసింగ్, లింగంపేట్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దేవిదాస్ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో తండా పెద్దలు రావుసింగ్, కిషన్, దేవుసింగ్,శంకర్,విట్టల్,పీర్య,శ్రీనివాస్, తుకారాం, రవి,రమేష్, బన్సీ, యాడిలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటా మార్మోగిన శివనామ స్మరణం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ భక్తులు ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఆదివారం అయ్యపల్లి గ్రామంలోని ప్రభుస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి ఉపవాస దీక్షలు వదిలారు .మండలంలోని ప్రతి ఇంటిలో శివనామ స్మరణంతో ప్రత్యేక పూజలు చేసి ఉపవాస దీక్షలు వదిలారు.ఇంటింటా శివుని చిత్ర పటాన్ని ఏర్పాటు చేసుకొని శివ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

## నూతన బోధనకు జాతీయ గుర్తింపు

**సూర్య వేల్పూర్**



తమ బోధనా విధానాల్లో నూతన ఆవిష్కరణలతో విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్న వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామ నివాసి డంగు రాజలింగం ను ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్సెస్ ఇన్నోవేటివ్ టీచింగ్ అనే అవార్డుకు ఎంపిక చేశారు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని ఆయన సొంతం చేసుకున్నారు చెన్నైలోని ప్రముఖ విద్యాసంస్థ ఏ ఎము ఈ టి యూనివర్సిటీ మరియు డా. జె. రామచంద్రన్ మారిటైమ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 33వ ఫౌండేషన్ డే -- టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమంలో 2026 సంవత్సరానికి గాను ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు.బోధనను వృత్తిగా కాకుండా బాధ్యతగా భావిస్తూ, వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థుల్లో ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించినందుకు డంగు రాజలింగం గారికి ఈ గౌరవం లభించడం విశేషం.ఈ గుర్తింపు ఉపాధ్యాయ వృత్తి మహత్వాన్ని మరోసారి చాటిందని విద్యావర్గాలు ప్రశంసిస్తున్నాయి.

## కాచాపూర్ లో వైభవంగా వీరేశ్వర స్వామి శోభాయాత్ర

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామంలో శ్రీ వీరేశ్వర స్వామి శోభాయాత్ర ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో శివలింగానికి పాలాభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి జంగం సిద్ధిరాములు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో ఉపవాస దీక్షలు విరమించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు .ఈ సందర్భంగా స్వామివారి శోభాయాత్రను గ్రామస్తులు కనులారా తిలకించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు స్వామి వారిని వేడుకున్నారు. శోభాయాత్ర సందర్భంగా పలువురు భక్తులు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామంలో కొనసాగిన శోభాయాత్రలో ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేటలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**- శివనామ స్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు**

**- త్రిలింగ రామేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు**

**- మాజీ జెడ్పీటిసి ప్రత్యేక పూజలు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట మండలంలోని తాం డూరు గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ త్రిలింగ రామేశ్వరాలయంలో ఆదివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగుతుంది. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయాన్ని ప్రత్యేక అలంకరణలో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు ఎంతో నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు స్వామి వారి సేవలో పాల్గొన్నారు.త్రిలింగ రామేశ్వరాలయంలో మాజీ జెడ్పీటిసి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, ప్రత్యేక పూజలు చేశారు. అలయంలోని ప్రతీ మూలలోనూ శివ భక్తుల ప్రార్థనలు, మంత్రోచ్ఛారణలతో గంభీరమైన ధ్వనులు వినిపించాయి. ఆలయ కమిటీ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వసతులు కల్పించారు.

## సిద్ధి రామేశ్వర ఆలయం వద్ద భక్తులకు పండ్ల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని సిద్ధి రామే శ్వర ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉండే భక్తుల కోసం ఆలయ ఆవరణలో పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ, కౌసల్యా దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్ద బచ్చా గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి భక్తులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## కైలాస కోటేశ్వర ఆలయంలో మాజీ విడిసి అధ్యక్షుడి పూజలు

**సూర్య- బిక్కనూర్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని అరేపల్లి తండా శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న కైలాస కోటేశ్వర స్వామి ఆలయంలో మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివుని దయతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డిగారి భారతి మోహన్ రెడ్డి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## హాక్ డిఫెన్స్ సమ్మిట్ - 2026లో పాల్గొన్న బీర్కూర్ యువకుడు

**సూర్య,బీర్కూర్**

బీర్కూర్ గ్రామానికి చెందిన కొట్టం సందీప్ అను యువకుడు హాక్ డిఫెన్స్ సమ్మిట్ – 2026 సదస్సులో పాల్గొ న్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సైబర్ క్రైమ్, ఇంటెలిజెన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిం చిన సదస్సుకు వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది సైబర్ భద్రతా నిపుణులు సాంకేతిక నిపుణులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇంత గొప్ప సదస్సులో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టడం వాటిని సమర్థవంతంగా చేది ంచే వినూత్నమైన పద్ధతులను, సాంకేతికతలను సైబర్ భద్రతపై మెల కువ లను పంచుకోవడం జరిగిందని తెలిపారు. దేశ సైబర్ భద్రత నిపుణుల సమక్షంలో గ్రామ యువకుడు పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే

**- జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రం లోని కేబీసీ రక్తనిధి కేంద్రంలో ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ బాలు తన జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్స రంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేలకు పైగా యూనిట్లను సేకరించి భారతదేశ ంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా గుర్తింపు పొందడం జరిగిందని అన్నారు.మానవ జీవితానికి సార్థకత సేవా మార్గమే అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు, మనం నిస్వార్థంగా చేసే సేవయే మనకు ఆ భగవత్ అనుగ్రహాన్ని మరింతగా దగ్గరకు చేస్తుందని యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,జమీల్ హైమద్, డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## మురికి కాలువను శుభ్రం చేయించిన సర్పంచ్

**సూర్య రెంజల్**

గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల సమ స్యను పరిష్కరించేందుకై పెద్ద మురికి కా ల్వను శుభ్రం చేయించినట్లు సర్పంచ్ జాద వ్ విజయ్ తెలిపారు. ఆదివారం రెంజల్ మండలంలోని కిషన్ తాండ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల మరియు గ్రామంలో గల పెద్ద మురికి కాలువను చెరువు వరకు జెసిపి సహాయంతో శుభ్రం చేయించినట్లు సర్పంచ్ తెలిపా రు.గ్రామ అభివృద్ధిని పనులను గుర్తించడం జరుగుతుందని, గ్రామ అభి వృద్ధి లక్ష్యంగా పనులను చేపట్టడం జరుగుతు ందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లతా బాయ్, గ్రామ పెద్దలు మోహన్, పవన్,బీమ్, శ్రీనివాస్ ఉన్నారు.